తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రముల ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్

సోమవారం, 13వ రోజు, మార్చి నెల, రెండు వేల పదిహేను

ప్రస్తుతం

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. విలాస్ వి.అఫ్జల్ పురకార్సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు.55/2015

మధ్య

గడ్డం కృష్ణయ్య....... పిటిషనర్

మరియు

షేక్ అల్లాద్ బేగం మరియు ఇతరులు......... ప్రతివాదులు

పిటిషనర్ తరపు న్యాయవాది: ఎం. ఆర్. వెంకటేశ్వరు సానిశెట్టి

ప్రతివాదుల తరపు న్యాయవాది:– ఎవరూ హాజరు కాలేదు.

న్యాయస్థానము ఈ క్రింది ఉత్తర్వును వెలువరించినది: –

ఉత్తర్వు:

శాశ్వత నిషేదాజ్ఞను కోరుతూ, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, ఒంగోలు నందు వేసిన ఓ.ఎస్.నెంబరు.1/2001లో వాది ప్రస్తుత పిటిషనరు. అందులోని వ్రాత పూర్వకంగా ప్రతివాది వేసిన ప్రకటన ఆధారంగా, ఐ.ఎ. నెంబరు.2207/2014 ద్వారా రెవెన్యూ అధికారులను ప్రతివాదులు 4 నుండి

7లుగా చేర్చుటకు పిటిషనరుకోరెను. ప్రాధమికంగా, పి.డబ్ల్యు–1/పిటిషనరుయొక్క క్రాస్ ఎగ్జామినేషన్ కు దావా వస్తుందననియు మరియు పిటిషనరు పిటిషను తరువాత పిటిషనును దాఖలు చేయచు వాయిదాలు కోరుచున్నారను, కారణముపై క్రింది కోర్టు సవాలు చేయబడుచున్నతేది.27-11-2014, ఉత్తర్వు ద్వారా చెప్పబడిన దరఖాస్తు కొట్టివేయబడినది దావా శ్వాశత నిషేధాజ్ఞ కోసం అయినందున, రెవిన్యూ అధికారుల హాజరు అవసరము గానీ సరియైనదని కాదని, క్రింది కోర్టు కూడా కనుగొనినది.ఈ రివిజనులోపేర్కొన్నఉత్తర్వుప్రశ్నించబడుచున్నది

2. ప్రతివాదుల వ్రాత పూర్వక వాంగ్మూలము కారణంగా వ్యాజ్యంలోనికి చేర్చుకొనుట అవసరమైనదనుఆధారముపై సవాలు చేయబడిన ఉత్తర్వును ప్రశ్నించుచున్నపిటిషనరు యొక్క ప్రాజ్ఞులు న్యాయవాది వాదనను వినినప్పటికీ ప్రతివాదులు 1 నుండి 3 యొక్క జోక్యమును మాత్రమే ఆరోపించుచూ శ్వాశత నిరోధము కొరకు దావా అను ముఖ్యమైన కారణము వలన, సవాలు చేయబడిన ఉత్తర్వులో నేను కలుగ చేసుకొనుటకు సుముఖముగా లేను, మరియు దావా ప్రకటనాత్మకమైనఉపయోగమునకు కాదు కనుక, దావాలో కోరబడిన ఉపశమనమునకు రెవెన్యూ అధికారుకులను ఏ విధంగాను సంబంధం లేదు మరియు దావా పి.డబ్ల్యు–1 యొక్క క్రాస్ ఎక్సామినేషన్ దశలో దావా ఉన్నది. అందులన, పార్టీగా చేర్చుకొనుటకు దరఖాస్తు సక్రమం గానే తిరస్కరించబడినది. ప్రత్యేకంగా, బాటా చెల్లించ లేదను కారణముపై అదే ఉపశమనం కోసం వేసిన గతంలో వేసిన దరఖాస్తు కొట్టివేయబడినది. అందువలన, ఎటువంటి జోక్యమునకుపిలుపు లేదు.

ఆ ప్రకారంగా సివిల్ రివిజన్ పిటిషన్ కొట్టివేయబడినది.ఆక్రమంలో, ఏవైనా ఇతర పిటిషన్లు ఉనట్లైతేఅవి ముగించబడినవిఖర్చులకుసంబంధించి ఎటువంటి ఉత్తర్వులేదు.

---

న్యాయమూర్తి శ్రీ. విలాస్ వి.అఫ్జల్ పురకార్

మార్చి 30,2015డి ఎస్ కే